NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త



తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం

28-7-2025



## బిట్రగండ గ్రామంలో బురద మాయం

**డ్రైనేజీ లేక గ్రామస్తులు ఇబ్బందులు**

**దశాబ్దాలు గడిచిన తీరు మారని ఊరు**





**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలో మారుమూ ల పంచాయతీ అయినా కొల్లాపూటు గ్రామ పంచాయితీ పరిధి గల బిట్రగండ గ్రామంలో చిన్నపాటి చినుకు పడితే చాలు ఊరంతా బురద మాయంగా మారుతుంది. ఈ గ్రామంలో 49 గిరిజన కుటుంబాలు నివసిస్తుండగా దశాబ్దాలు గడిచిన ఈ గ్రామానికి ప్రభుత్వాల ద్వారా సిసి రోడ్డు గానీ,డ్రైనేజీ కాలువ గాని, సరైన రోడ్డు సదుపాయం గాని, ఇలా చెప్పుకునిపోతే చాల సమస్యలతో కొట్టుమిట్టు లాడుతుంది. ఆ పంచాయతీలో రెండు రెవెన్యూ గ్రామాలు ఉండగా దాంట్లో బిట్రగండ ఒక రెవెన్యూ గ్రామం. పేరు గొప్ప ఊరు చెత్త అని గ్రామస్తులు వెల్లబోసుకుంటున్నారు. చిన్నపాటి వర్షాలతో గ్రామం మొత్తం బుర్దమయంతో తలపిస్తూ కాలు వేసి అడుగు వేయలేని దుస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వీధి నుంచి మరొక్క వీధికి వెళ్లాలన్న తల బాదుకోవలసిన దుస్థితి ఏర్పడు తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామ సమస్యలు గుర్తించి సంబంధిత అధికారులకు ప్రజా ప్రతినిధులకు దరఖాస్తు రూపంతో అందించిన మా సమస్యలు పరిష్కారం అవడం లేదని వార్డు సభ్యుడు బి. సుందర్, గ్రామ యూత్ కమిటీ సభ్యులు ఆనందరావు, శంకర్ దామోదర్, గ్రామ నాయుడు బి. పండు, గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికి సిసి రోడ్డు,డ్రైనేజీ కాలువలు నిర్మాణాలు చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## రోడ్డు మీద నడిపే వాహనాలకు నెంబర్ అవసరం లేదా??

**చిన్న వాహనాలకు కేసు నమోదు చేస్తారు !?**

**డాక్టర్లను పట్టించుకోరా?**

**పెద్ద వాహనాలు కనిపించవా??**





**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోతే కేసులు నమోదు చేస్తారు. లైసెన్సులు లేవు మద్యం సేవించిన నడుపుతున్నారు అంటూ కేసులు నమోదు చేసి ఫైన్లు వేయడం తరచూ చూస్తుం టాం. కానీ నెంబర్ ప్లేట్లు లేకుండా, ఎటువంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, ఒక్కొక్కసారి మద్యం సేవించి సైతం టా క్టర్లను నడుపుతున్న అధికారులు పట్టించుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ట్రాక్టర్లు వాహనాలు కావా, అవి గుద్దితే ప్రాణాలు పోవా అనే ప్రశ్నలు సైతం తలెత్తు తున్నాయి. లారీలు బస్సులు బురదలో కూరుకుపోతే ట్రాక్టర్ ఇంజన్ తీసుకువచ్చి వాటిని బయటకు లాగుతారు. అంటే బస్సులు లారీలను సైతం లాగే సామర్థ్యం కలిగిన ట్రాక్టర్ ఎంత బలిష్టమైనదో ఇట్టే అర్థమవుతుంది. అది ఏమాత్రం ఢీకొంటే ప్రాణాలు ఉంటాయా పోతాయా అన్నది ఆ భగవంతునికే తెలియాలి. ఇటువంటి వాహనాలకు నెంబర్లు లేకుండా లైసెన్స్ లేని వారు డ్రైవ్ చేసిన, మైనర్లు ట్రాక్టర్లు తీస్తున్న అధికారుల కంటపడకపోవడం విచిత్రం. వారి కంటబడిన ఎందుకులే అని విడిచి పెడుతున్నారా లేక వారితో సంబంధాలు పెట్టుకున్నారా అన్నది అంత చిక్కని ప్రశ్నగా మారింది. ఇటువంటి నెంబర్ ప్లేట్లు లేకుండా ట్రాక్టర్లు ఇసుక ర్యాంపుల్లో ఇసుకను . చెరువుల్లో మట్టిని లోడు చేసుకుని దర్జాగా రోడ్లపై పరిగెత్తిస్తూ డాక్టర్ యజమానులు జేబులు నింపుకుంటుంటే అధికారులు చోద్యం చూడడం గమనార్హం. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా. నెంబర్ ప్లేట్లు లేకుండానడుపుతూ ఉంటారు.చోడవరం పరిసర ప్రాం తాల్లో వందలాది తిరుగుతున్న ట్రాక్టర్లలో కేవలం పదుల లోపే లైసెన్సు కలిగిన డ్రైవర్లు ఉన్నారంటే ఆశ్చర్యపోక తప్పదు. ఇంతలా విచ్చలవిడిగా ట్రాక్టర్లు రోడ్లపై పరుగులెత్తుతున్న అధి కారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సర్వత్ర విమ ర్శలకు తావిస్తుంది. ట్రాక్టర్ల ద్వారా మట్టి ఇసుక దర్జాగా తరలి స్తూ యజమానులు జేబులు నింపుకుంటూ లైసెన్స్ లేని డ్రైవర్లకు ఎంతో కొంత ముట్ట చెబుతూ తమ గల్లా పెట్టెలు నిం పుకుంటున్నారని ఎవరైనా అధికారులు ఆపితే 10 పరకా చేతులో పెట్టి తప్పించుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నెంబర్ ప్లేట్లు లేని వాహ నాలపై చర్యలు తీసుకోవడమే కాకుండా, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కూడా చర్యలు తీసుకొని ప్రమాదాలు నివారించాలని ఈ ప్రాంతాలు కోరుతున్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి తెదేపా పార్టీ కట్టుబడి ఉంది

**అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్‌గా నియమించడం**

**ఆంధ్ర ప్రజల అదృష్టం**



**అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

ఉత్తరాంధ్ర అభివృద్ధి, పార్టీ నాయకులకు గౌరవం కలిగించడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని పాడేరు తెదేపా ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు.ఆదివారం ఆమె నివాస గృహమందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉ త్తరాంధ్రకు చెందిన అశోక్ గజపతి రాజుకు గోవా గవర్నర్ పదవి లభించడం, కింజరపు రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానాశాఖ మంత్రిగా ఎంపిక కావడం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన కలిశెట్టి అప్పలనాయుడు ఎంపీ కావడం తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో సాధ్యమైందన్నారు.వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రకు అన్యాయం జరిగిందని, పరిశ్రమలన్నీ తరలించబడ్డాయని విమర్శించారు.చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఇప్పుడు ఉత్తరాంధ్ర వేగంగా అభివృద్ధి దిశగా సాగుతోందన్నారు. విశాఖకు టీసీఎస్, కాగ్నిజంట్, గూగుల్ వంటి గ్లోబల్ సంస్థలు వచ్చాయని గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, విశాఖ రైల్వే జోన్, ఐటీ సెజ్, విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి నిధులు కేటాయించారన్నారు.ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణి, నియోజకవర్గ తెలుగు యువత డప్పోడి వెంకటరమణ, ఎస్ టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి రమేష్ నాయుడు, ఎంపిటిసి ఉషారాణి, వర్తన వరలక్ష్మి పాల్గొన్నారు.

## కనపడుటలేదు. చూపిస్తారా.. చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి**

**ఆదాయం ఫుల్ సౌకర్యాలు నిల్**

**బోర్డు సైతం పెట్టలేని స్థితిలో ఆర్టీసీ!?**





**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నేమ్ బోర్డు లేకపోవడం కిక్కిరి సిన దుకాణాలు, ఆటోలు, ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్స్ తో ఎక్కడ ఉన్నది తెలియక ప్రయాణికులు ప్రజలు నిత్యం నానా ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంత ప్రయాణికులు ఆర్టీసీ కాంప్లెక్స్ లేదనుకుని తరచూ ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కాంప్లెక్స్ చుట్టూ 28 షాపులు, బైక్ స్టాండ్ వెరసి అద్దెల రూపంలో నెలకు సుమారు ఎనిమిది లక్షలు ఆదాయం వస్తున్నను, ప్రయాణికులకు కనీస సౌక ర్యం కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారనే ఆరో పణలు ఉన్నాయి. తాగునీటి సౌకర్యం మరుగుదొడ్లు లేకపో వడంతో దూర ప్రాంత ప్రయాణికులు, నిత్యం ప్రయాణించే విద్యార్థులు ఉద్యోగులు మహిళలు తరచూ నానా ఇబ్బం దులు పడుతున్నారు. జిల్లా కేంద్రానికి రెండవ పట్టణమైన చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్వహణపై అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారని ప్రయాణికులు ప్రజలు ప్రజా సంఘాలు వారు ఆరోపిస్తున్నారు. ప్రయాణికుల కనీస వసతి సౌక ర్యాలు పై కంట్రోల్ పాయింట్ అధికారులు కూడా పట్టిం చుకోవడంతో, వేచి ఉండే ప్రయాణికుల బాధలు వర్ణనా తీతం. లక్షల్లో ఆదాయం గడిస్తున్న చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నేమ్ బోర్డ్ ప్రయాణికుల కు కనీస వసతులు తక్షణమే ఏర్పాటు చేయవలసిందిగా ప్రయాణికులు ప్రజా మహిళ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి మండలం వేగేశ్వ రపురం గ్రామ శివారులో కోడిపం దాలు నిర్వహిస్తున్న సమాచారంతో ఎస్సై రామ కృష్ణ సిబ్బందితో దాడులు నిర్వహించారు .ఈ దాడుల్లో అదే గ్రామానికి చెందిన నలు గురి వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1050రూ.. ఒక కోడి పుంజు, కోడి కత్తి స్వాధీనం చేసుకున్నారు వారిపై కేసు నమోదు చేశారు.మండలంలో అసాంఘిక కార్యక్రమాల కు తావివ్వమని ఎస్సై పేర్కొన్నారు.మండలంలో అసంఘిక కార్యక్రమాలపై నిరంతరం డ్రోన్ నిఘా ఉందని కోడి పందాలు, పేకాట వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ తెలిపారు.కానిస్టేబుల్ సురేష్, ఫణి కుమార్ పాల్గొన్నారు.

## వాసవి ఇంటర్నేషనల్‌లో అనకాపల్లిని ప్రథమ స్థానంలో ఉంచండి

**ఇంటర్నేషనల్ కార్యదర్శి శ్రీనివాస్**



**అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లాను అంతర్జాతీయ వాసవి క్లబ్లో ప్రథమ స్థానంలో ముంచే విధంగా జిల్లా క్లబ్బులన్నీ సహకార అందించాలని అం తర్జాతీయ వాసవి క్లబ్ పరిపాలన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ చేశారు. ఆదివారం అనకాపల్లి వై ఎస్ వి ఏ హాల్లో జిల్లా గవర్నర్ కే పూర్ణిమ అధ్యక్షతన జరిగిన సెకండ్ క్యాబినెట్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరు గుతుందని, ముఖ్యంగా మహాప్రస్థానం ఎంతో ప్రాచుర్యం పొందిందని చెప్పారు. ఇప్పటికి ఆరు మాసాలు గడిచిందని మరో ఆరుమాసాలు గడువుంది కాబట్టి జిల్లా వాసవి క్లబ్ అని కృషి చేసి అనకాపల్లి జిల్లాను అంతర్జాతీయ స్థాయిలో అన్నింట ముం దుండేటట్టు చూడాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ సేవా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సభకు అధ్యక్షత వహించిన గవర్నర్ పూర్ణిమ మాట్లాడుతూ ఈ ఆరు మాసాలలో జిల్లాలో చేపట్టిన సంక్షేమ సేవా కార్యక్రమాలను వివరిస్తూ అంత ర్జాతీయ స్థాయిలో అనకాపల్లి కి ద్వితీయ ఉత్తమ స్థానం లభిం చిందని విదేశీపూర్తితో తొలి స్థానాన్ని సంపాదించుకునే విధంగా సహకారం అందించాలని కోరారు. ఈనెల ఎనిమిదవ తేదీన జిల్లా వ్యాప్తంగా వాసవి మాతకు చీర సారె సమర్పించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐసి అధికారులు వరహాలు రావు, ఎస్ శ్రీను, కే శేషగిరిరావు,వై నర్సింగరావు , వైస్ గవర్నర్ పి మల్లికి తదితరులు ఈ కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉత్తమ సేవలు అందిం చిన ఆర్సీలను సత్కరించి బహుమతులు అందజేశారు. అలాగే డాన్ టు డస్క్ కార్యక్రమంలో ఉత్తమ క్లబ్ లకు బహుమతులు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులతో పాటు ఐఈసి అధికారులను జిల్లా గవర్నర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. జిల్లాలో గల ఐపీసీలు, ఆర్సీలు, జోన్ చైర్మన్లు, పిఎస్టీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో అభివృద్ధి నోచుకోని గిరి పల్లెలు



**ఏడాది పాలనలో సంక్షేమం అభివృద్ధి**

**పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం**

**పాడేరు తెదేపా ఇంచార్జి**

**మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**

**అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

గత వైసిపి పరిపాలనలో గిరిజన ప్రాంతమంతా అభివృద్ధికి నోచుకోలేదని సంక్షేమం అభివృద్ధి గాలికి వదిలేసిందని రాష్ట్రంలో కూటమి పార్టీ ఏర్పడి తెలుగుదేశం పార్టీ అధినా యకుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయి సంవత్సర కాలంలోనే అభివృద్ధి సంక్షేమం పరుగులు పెట్టిస్తున్నారని పాడేరు నియోజకవర్గం తెదేపా ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆదివారం మోదపల్లి, సప్పిపుట్టు గ్రామాలకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15,000 ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పథకం ద్వారా వృద్ధులు,వితంతువులకు రూ.4,000 దివ్యాంగులకు,కుష్టు వ్యాధిగ్రస్తులకు రూ.6,000 కిడ్నీ,కాలేయం తలసీమియా బాధితులకు రూ.10,000 పూర్తి వైకల్యం ఉన్న వారికి రూ.15,000 అందించడం జరుగుతుందన్నారు. దీపం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం జరుగుతున్నారు. యు వతకు ఉద్యోగాలు16,347 పోస్టులతో డీఎస్సీ పోలీస్ శాఖలో నియామకాలు పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగిందన్నారు. మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు15,న ప్రారంభిం చడటం జరుగుతున్నారు.రైతు సంక్షేమం ద్వారా కేంద్రంతో పాటే రాష్ట నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం చేయడం జరిగిందన్నారు.204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ చేసి కేవలం రూ.5 కే నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం కూడా తీయ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా విజయ రాణి, డప్పోడి వెంకటరమణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు ఆహారం అందించిన మోదకొండమ్మ ట్రస్ట్



**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం లో గల శ్రీ మొదకొండమ్మ తల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిస్సహాయ స్థితిలో ఉ ండే నిరాశ్రయులకు ఆహారంఅందజేశారు. చోడవరం,అనకాపల్లి విశాఖ జిల్లాలో సుమారు 260 మందికి ఆహార పొట్లాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మదన్ మోహన్, గొలుకొండ గణేష్,బీలా సతీష్ తప్పెట్ల గణేష్, సంజయ్, గుప్తా, అనిల్, కార్తీక్,రవి,వర్ధన్ పాల్గొన్నారు.

## మీ భూమిని మీకు తెలియకుండా మారిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు




చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

మీ సాగు అనుభవంలో ఉన్న భూమిని ఇతరుల పేరు మీదికి మారిస్తే విలేజి రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, తహసిల్దార్ లు సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం చట్టరీత్యా నేరస్తులు అవుతారని రెవెన్యూ ఉన్నత వర్గాలు తెలిపాయి. తప్పు చేసిన ప్రతి ప్రభుత్వ అధికారి మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చునని, రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు విషయంలో ఒకరి భూమి మరొకరికి, 1బి , అడంగళ్ మంజూరు చేస్తే , 1బి కరెక్షన్ కోసం రైతులు ఆర్.ఓ.ఆర్ చట్టం కింద రెవిన్యూ డివిజనల్ అధికారి దగ్గర అప్పీల్ గాని, జాయింట్ కలెక్టర్ దగ్గరకు గాని అప్పీల్ కు వెళ్ళవలసిన అవసరం లేదు. సంబంధిత తహసిల్దార్ అర్జీకు పెట్టుకోవాలి. (మీ భూమి పత్రాలు చూపించి ఆ అర్జీకి జిరాక్స్ జతపరచాలి). మీతో విచారణ చేయకుండా మీ భూమిని ఇతరులకు ఆన్లైన్ నందు 1బి, ఆడంగల్, పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేసినందుకు గాను విలేజిజి రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, తహసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు. వీరి మీద చర్యలు తీసుకోమని పై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు, .. పై అధికారులు చర్యలు తీసుకొనకపోతే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం క్రిమినల్ అప్పీల్ నెం. 1837/2019 కింద అర్హులు. తప్పుచేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు. దీనికి పై అధికారుల అనుమతి అనవసరమని తెలిపారు. ఈ తీర్పు ప్రతి ప్రభుత్వ అధికారికి వర్తిస్తుంది.మీ భూమి ఇతరుల పేరు మీదికి మారిందని, ఏ ఒక్కరు ఆందోళన పడకూడదని తెలియజేశారు.

## ఆటో కార్మికులకు తక్షణమే వాహన మిత్ర ఇవ్వాలి

**ఏ.ఐ.టి.యూ.సి. డిమాండ్.**

**ఆటో కార్మికుల నిరసనలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు**




చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం కింద 15 వేల రూపాయలు ఇచ్చి తక్షణమే ఆదుకోవాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆదివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరసన, మానవహారం కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు దొరబాబు పాల్గొని మాట్లాడుతూ రహదారులు అన్నీ పూర్తిగా గోతులమయం కావడంతో ఆటోలు తరచూ రిపేర్లకు గురవుతున్నాయన్నారు. రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించి, ఆటోల కి ఇన్సూరెన్స్ రేట్లు తగ్గించాలని, ఆటో కార్మికులకు పి.ఎఫ్ ఈ.ఎస్.ఐ తో కూడిన సంక్షేమ పథకాన్ని ప్రవేశ పెట్టాలని కోరారు. ఆటో కార్మికుల పైన పెట్టిన ట్రాఫిక్ కేసులు వెంటనే రద్దు చేయాలని, ఆటోలకు ఫిట్నెస్ సర్టిఫికెట్ మాన్యువల్ పద్ధతిలో వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యుడు వియ్యపు రాజు, సంపత్ వినాయక ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రధాన కార్యదర్శిగా నల్లగాసు నవీన్ కుమార్ ఎన్నిక

దేవరకొండ నీలగిరి వార్త



నల్గొండ జిల్లా ఫ్లెక్స్ ప్రింటింగ్ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ డివిజన్ కి చెందిన నల్లగాసు నవీన్ కుమార్ ను ఆదివారం ఏకగ్రీవం గాఎన్నుకున్నారు. జిల్లా కేంద్రం లో జిల్లా సమావేశంలో అంతరం జిల్లా కమిటీ నీ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా చిలుకూరి జగన్నాథ్ , ప్రధాన కార్యదర్శిగా నల్లగాసు నవీన్ కుమార్. కోశాధికారి గా కల్లూరి నాగేష్ ను ఏకగ్రీవం గాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఫ్లెక్స్ ప్రింటింగ్ యాజమాన్యం పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టినరోజు వేడుకలు




తాండూరు, జూలై 27 :

తాండూరు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం భద్రశ్వర్ దేవాలయం సమీపంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరుకుల నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలి శివకుమార్, కృష్ణ ముదిరాజ్, రిపోర్టర్లు సంజీవ్, లక్ష్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా సహకార సంఘాలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు రైతన్నలకు మేలు చేసే సహకార బ్యాంకుల అభివృద్ధిలో నూతన కార్యవర్గం రైతులు పట్ల సమన్వయంతో పనిచేస్తూ సహకార బ్యాంకు ను అభివృద్ధి పథంలో నడిపించాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం కొవ్వూరు మండలం కాపవరం గ్రామం లోని ది కాపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకలు ఘనంగా నిర్వహించారు అధ్యక్షులుగా సుంకర సత్తిబాబు, సభ్యులుగా వెంపాటి సత్యనారాయణ మడిచర్ల నాగ వీరభద్రరావులు చే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావులు ప్రమాణ స్వీకారం చేయించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల కంట కన్నీటిని మిగిల్చిందని అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ముందుకు నడుస్తుందని రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడంతో పాటు ఆరు రోజులలోనే రైతుకు ధాన్యం డబ్బులను బ్యాంకు ఖాతాలో వేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో రైతులను పూర్తిగా మోసం చేసిందని పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, పండించిన ధాన్యాన్ని కనీసం గోను సంచులు ఇవ్వలేని పరిస్థితుల్లో గత ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సహకార బ్యాంకుల అభివృద్ధితో రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల పరిషత్ అధ్యక్షులు కాకర్ల నారాయణ, జనసేన గోపాలపురం ఇన్చార్జి దొడ్డికర్ల సువర్ణ రాజు, ఉపయోగ గోదావరి జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, ఎంసి డైరెక్టర్ గంగుమళ్ల స్వామి, కొప్పాక విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమనే రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని సూర్యదేవర రంజిత్ కుమార్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, భారతీయ జనతా పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు డేగల సునీత, జనసేన చాగల్లు మండల అధ్యక్షులు ఉప్పులూరి చిరంజీవి తాలపూడి మండల అధ్యక్షులు గంట కృష్ణ, భారతీయ జనతా పార్టీ నాయకులు పెరుగు పోతురాజు గంట్రోతు పవన్, కాపవరం సొసైటీ కార్యదర్శి ఏనాగేశ్వరరావుఎన్డీఏకూటమినాయకులు పాల్గొన్నారు.

## 22 మంది డాక్టర్లు, నర్సులపై చర్యలు చేపట్టేందుకు విచారణకు ఆదేశం

**2020లో అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో నిర్వాకాలు**

**ఏసీబి ఆకస్మిక తనిఖీలో వెల్లడి**

**అవినీతి, పాలన మరియు పర్యవేక్షణ లోపాలు**

**ఇన్‌పేషెంట్లపై తప్పుడు లెక్కలు, మందుల వినియోగాన్ని చూపని నర్సులు**

**గత ప్రభుత్వ హయాంలో పరిస్థితికి అద్దంపట్టిన ఏసీబీ నివేదిక**

**శీఘ్ర విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**గత నేపథ్యంలో నిరంతర సమీక్షలు, పర్యవేక్షణపై దృష్టి సారించిన మంత్రి**

అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

ప్రభుత్వాసుపత్రుల్లో పాలన మరియు పర్యవేక్షణ లోపాలు, అక్రమాలతో వైద్య సేవల నాణ్యత లోపించడంపై వైద్యారోగ్య శాఖా మంత్రి తరచుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి గత ఏడాది కాలంగా మంత్రి తరచుగా సమీక్షలు నిర్వహిస్తుండడంతో కొంతమేర మార్పు స్పష్టంగా కనిపించి. ఈ వారసత్వ సమస్యకు అద్దంపడుతూ గతంలో అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆసుపత్రిలో పలు అక్రమాలకు పాల్పడిన 22 మంది వైద్యులు, నర్సులపై శీఘ్రగతిన విచారణ చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.వివరాల్లోకి వెళ్తే అనకాపల్లి ఆసుపత్రిలో పలు అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారంతో ఫిబ్రవరి,2020లో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు అక్రమాలపై నివేదిక సమర్పించింది. ప్రభుత్వాసుపత్రుల్లో గత ప్రభుత్వ పాలనా కాలంలో నెలకొన్న పరిస్థికి అద్దంపట్టిన ఏసీబీ నివేదిక మేరకు నియమాల ప్రకారం క్రమశిక్షణా చర్యల్ని చేపట్టేందుకు అప్పటి డిసిహెచ్ యస్(డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్), మరో తొమ్మిది మంది వైద్యులు, 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సుల అక్రమాలపై శీఘ్ర గతిన విచారణ చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

**అక్రమాలు-వైఫల్యాలు**

లైసెన్స్ లేకుండా క్యాంటీన్ నిర్వహణ, భోజనం అందించాల్సిన రోగుల వివరాల్ని తెలపకపోవడం, ఆహార సరఫరా నాణ్యత పట్ల నిర్లక్ష్యం, నియమాలకు భిన్నంగా సివిల్ పనుల్ని కట్టబెట్టడం, వైద్యులు, ఇతర సిబ్బంది హాజరును నియంత్రించకపోవడం, సరైన పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమైన అప్పటి డిసిహెచ్‌యస్ పై మేజర్ పెనాల్టీ విధించేందుకు విచారణ చేపట్టాలని ఏసీబీ అధికారులు ఈ ఏడాది జూన్‌లో ఇచ్చిన తమ నివేదికలో సూచించారు. ఈ విషయాల్లో నిర్లక్ష్యం వహించడంతో పాటు తమ తమ విధుల నిర్వహణలో వైఫల్యం చెందిన మరో 9 మంది వైద్యులపై కూడా క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఏసీబీ సిఫారసు చేసింది. 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపై కూడా క్రమశిక్షణా చర్యల్ని చేపట్టాలని ఏసీబీ కోరింది. ఇన్‌పేషెంట్లను ఎక్కువగా చూపడంతోపాటు, రోగులకిచ్చే భోజనం నాణ్యతపై నిర్లక్ష్యం, డైట్ చార్ట్ ను ప్రదర్శించకపోవడం, మందుల సరఫరా మరియు వినియోగం వివరాల్ని సరిగా చూపకపోవడం, తమ విధుల్ని సరిగా నిర్వహించకపోవడం వంటి లోపాల కారణంగా వీరిపై చర్యలు చేపట్టాలని ఏసీబీ అధికారులు తమ నివేదికలో సూచించారు. ఈ నివేదికలో వెల్లడైన అప్పటి పరిస్థితిపై వెంటనే విచారణ చేపట్టాలని, ఆ మేరకు తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టి వారిని తగు విధంగా శిక్షించాలని మంత్రి ఆదేశించారు.దీంతో పాటు రూ.74,000 మేరకు వాహన ఇంధనం వినియోగంలో తప్పుడు లెక్కలు చూపిన డ్రైవరు, డ్రెస్సింగ్ పనులు చేసిన కాంట్రాక్టు శానిటేషన్ వర్కర్ పై కూడా తగు క్రమశిక్షణా చర్యల్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు.గతానికి భిన్నంగామంత్రిగా బాధ్యతల్ని చేపట్టిన అనతికాలంలోనే ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న పరిస్థితుల్ని గమనించి ఆందోళన చెందిన మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్పుకోసం ప్రయత్నాలు మెదలుపెట్టారు. వైద్య సిబ్బంది హాజరు, రోజువారీ ఓపీ, ఐపి సేవల నిర్వహణ, అవినీతిని అరికట్టడానికి చేపట్టాల్సిన చర్యలు మొదలైన వాటిపై తరచూ సమీక్షలు జరిపి ఉన్నతాధికారులకు తగు ఆదేశాలిస్తున్నారు. ఫలితంగా వైద్యుల హాజరు, వివిధ సేవల నిర్వహణ, డయాగ్నొస్టిక్ పరీక్షలు, పడకల వినయోగం వంటి విషయాల్లో స్పష్టమైన మార్పు కన్పించింది.క్షేత్ర స్థాయిలో వివిధ ఆరోగ్య పథకాల అమలు, వైద్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణ వంటి విషయాల్లో జిల్లా స్థాయి అధికారులైన డిఎంహెచ్వోలు మరియు డిసిహెచ్‌యస్ అధికారులనే బాధ్యుల్ని చేస్తామని, నిర్లక్ష్యం చేసేవారిపై చర్యల్ని తీసుకుంటామని వారితో ముఖాముఖిగా నిర్వహించిన సమావేశాల్లో మంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు గతేడాదిలో పనితీరు ఆధారంగా పలువురు జిల్లా స్థాయి వైద్యాధికారుల నియామకాలు చేశారు. సరిగా పనిచేయని వారిని తొలగించి స్పష్టమైన సందేశాన్నిచ్చారు. అక్రమాల్ని అరికట్టే దిశగా ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సూపరింటెండెంట్లు, అకౌంటెంట్లు వంటి వారిని వేరే కార్యాలయాలకు బదిలీలు చేశారు. ఉన్నత స్థాయిలో పలు ఆసుపత్రుల సూపరింటెం డెంట్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లను కూడా ప్రతిభ ఆధా రంగా మార్చడం, నియమించడం జరిగింది.గత ప్రభుత్వ హయాంలోని పరిస్థితిని వెల్లడిస్తూ ఏసీబీ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో ప్రభుత్వాసుపత్రుల్లో మార్పు తెచ్చేందుకు మరింత పటిష్ట మైన చర్యల్నిచేపట్టాలనిమంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆదేశించారు.


## పేదలకు రేషన్ కార్డులు వరం

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనే లక్షలాది రేషన్ కార్డులు**

**పంపిణీ చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**






దేవరకొండ నీలగిరి వార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం లక్షలాదిగా తెలంగాణ వ్యాప్తంగా నూతన రేషన్ కార్డులను అందించి పేదల ప్రజా పాలన ప్రభుత్వంగా నిరూపించుకుంటుందని జిల్లా ఇన్చార్జి మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి ఎక్స్ రోడ్డు ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నూతన రేషన్ కార్డులను నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎస్టి, ఎస్సీ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంత్రి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి తననవంతుగా ఎక్కువ నిధులు అందించి సహకరిస్తానని, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు.దేవరకొండ నియోజకవర్గంలో శాసనసభ్యులు కోరిన విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధి ,ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ నిధులు కేటాయించి తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటిది తమ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతున్నదని, అంతేకాక ధనవంతులతో సమానంగా సన్న బియ్యంతో భోజనం చేసే విధంగా చర్యలు చేబడుతున్నాం.ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు, 42 శాతం బీసీ రిజర్వేషన్ కు సిఫారసు చేయడం జరిగిందని, ఎక్కడా లేని విధంగా కులగణన చేశామని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న కార్యక్రమాలు పేదలకే చేరాలని తెలిపారు. తన మంత్రిత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా దేవరకొండకు ఎక్కువ నిధులను ఇచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి పునరుద్ఘాటించారు.స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు కొత్తగా 11736 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని, అంతేకాక రేషన్ కార్డులలో 15837 మందిని సభ్యులుగా చేర్చి వారందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం అని అన్నారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు అవసరమని ,గత పది సంవత్సరాలలో ప్రభుత్వం రేషన్ కార్డులివ్వనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చిందని, రుణమాఫీలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో 360 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యమిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇతర నియోజకవర్గాలతో సమానంగా దేవరకొండను అభివృద్ధి చేస్తానని తెలిపారు.దేవరకొండ నియోజకవర్గానికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో ఎక్కువ నిధులు కేటాయించాలని, రహదారులు లేని తండాలకు రహదారులకు నిధులు మంజూరు చేయాలని ,మైదాన ప్రాంతంలో ఐటిడిఏ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1800 కోట్ల రూపాయలతో డిండి ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, దేవరకొండ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని, భూ భారతి, బిసి కులగనన, చేపట్టామని, దేవరకొండ లాంటి వెనుకబడిన ప్రాంతం అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, అయితే చనిపోయిన వారి పేర్లను రేషన్ కార్డులో నుండి తొలగించే విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెప్పాలని కోరారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో చౌకధర దుకాణ డీలర్లు పారదర్శకంగా ఉండాలని ,ఈ విషయంలో ఎలాంటి ఆరోపణలున్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కోరారు.అన్ని ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందేందుకు ,ముఖ్యంగా హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు తప్పనిసరి అని అన్నారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 62155 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, అంతేకాక 80201 మందిని రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులుగా చేర్చడం జరిగిందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, అటవీ భూముల సర్వే తదితరాల వల్ల భూ సమస్యలు తీరే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,లబ్ధిదారులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**- రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ శుభప్రద్ పటేల్**





**తాండూరు, జూలై 27 :**
పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ శుభప్రద్ పటేల్ నోట్ బుక్స్ పంపిణి చేశారు. ఆదివారం అయన పుట్టినరోజు సందర్భంగా భావిగి భద్రేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేటీఆర్ పిలుపుమేరకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బీసీ కళాశాల వసతి గృహం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి, మొక్కలు నాటినట్లు తెలిపారు. తదనంతరం భావిగి భద్రేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాయకులు, కార్యకర్తలు , అభిమానుల ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాను ప్రసాద్, శ్రీశైలం, లక్ష్మణ్ చారి , సాయి మనోహర్ , గౌస్ , మొయిజ్, చందు పటేల్, రమేష్ గౌడ్ , శ్రీధర్, బాలు యాదవ్, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎం రాక ఏర్పాట్లను పరిశీలన చేసిన ఎమ్మెల్యే



**తాండూరు, జూలై 27 :**
ఈ నెల 29న దాదాపు 230 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వస్తున్న డిప్యూటీ సి ఎం రాకకోసం ఏర్పాట్లను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిశీలన చేశారు.
ఆదివారం తాండూర్ నియోజకవర్గ పరిధిలో యాలాల్ మండలంలోని దౌలాపూర్ గ్రామ పరిధిలో నియోజకవర్గనికి మంజూరైన ఆరు నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లకు మరియు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తో పాటు వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లతో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరవుతున్న సందర్భంగా ఏర్పాట్లు ను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు



**తాండూరు, జూలై 27 :**
తాండూరు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నివాసంలో తాండూరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరుకుల నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పి శ్రీశైలం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టౌన్ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి బర్త్డే కేక్ కట్ చేసి శాలువతో సత్కరించారు . నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నయన్ అప్పు, బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీం ,పట్టణ మైనార్టీ ప్రెసిడెంట్ మొహమ్మద్ యునిస్ , ఇంతియాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మోటివేషన్



**యువ వికాసం ద్వారా విద్యార్థులకు మానసిక పరివర్తన మోటివేషన్**

**ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలి**

**విద్యకు పేదరికం అడ్డుకాకూడదు**

**లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి**



**దేవరకొండ నీలగిరి వార్త**
విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవడం కోసం ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ అన్నారు. డిండి మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు పేదరికం అడ్డుకాకూడదని సమయ పాలనను సద్వినియోగం చేసుకుంటూ పాఠశాల స్థాయి నుండి ఉన్నత స్థితికి వెళ్లడానికి మార్గాన్ని ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయుల బోధనను అందిపుచ్చుకోవాలని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడా విజ్ఞాన రంగాలలో ప్రావీణ్యాన్ని సాధించాలని తెలిపారు. పేద విద్యార్థుల కోసం లయన్స్ క్లబ్ ముందుంటుందని యువ వికాసం ద్వారా మాదకద్రవ్యాల వాడకం నివారణకై, పర్యావరణ ప్లాస్టిక్ నివారణ కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య , జెడ్ సి వనం శ్రీనివాసులు, ఎంజేఎఫ్ గాజుల రాజేష్ ,లయన్స్ మెంబర్స్ నల్లగాసు సత్యనారాయణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



**దేవరకొండ నీలగిరి వార్త**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు సముచితమైన న్యాయం చేయడానికి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని ఎస్టీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ జిల్లా ఇన్చార్జి మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దేవరకొండ పురపాలక సంఘం నందు స్థానిక శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అధ్యక్షతన టి యు ఎఫ్ ఐ డి సి1.35 కోటి నిధులతో స్వర్ణకార వీధిలోని సి. సి. రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్. ఎల్. సి. శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్, పబ్లిక్ హెల్త్ ఎస్సీ పిహెచ్ కె. వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈ ఈ పీహెచ్ మనోహర, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లపల్లి నరసింహ, మాజీ వైస్ చైర్మన్ మొహమ్మద్ రహత్ అలీ, మాజీ కౌన్సిలర్లు, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్. రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్, మునిసిపల్ అధికారులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలి



**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
యువత ఉపాధి కోసం వ్యాపారంగంలో అడుగుపెట్టడం అభినందనీయమని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చర్చి కాంపౌండ్ మంజీర వాటర్ ప్లాంట్ సమీపంలో శ్రీ గీత మాడ్యులర్ ఇంటీరియర్ డిజైన్ యూనిట్ ను ఆయన ప్రారంభించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ రమావత్ సిద్దు సైదులు ఇంటీరియర్ రంగంలో శిక్షణ తీసుకొని వారు సొంతంగా యూనిట్ ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. స్థానిక ప్రజలు చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం ఆంధ్ర తెలంగాణ సరిహద్దులో ఉండటం వలన అనేక వ్యాపార సంస్థలు ఇక్కడ తమ షోరూంలు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, పార్టీ నాయకులు తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, నాగుల వాసు, పందిరి మల్లేష్, సత్యనారాయణ రెడ్డి, సాయి నేత, రమేష్ గద్దల శిరీష, బొజ్జ సంజయ్, సాజిద్ నిర్వాహకులు రమావత్ సైదులు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిది



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు... ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనగాం ఎక్స్ రోడ్డు వద్ద మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తల్లిదండ్రులు బూర లక్ష్మయ్య గౌడ్, బూర రాజమ్మ ల జ్ఞాపకార్థం వారి విగ్రహాలను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి, తనను చదివించారని, వారి జ్ఞాపకార్థం వారి విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. సమాజానికి సేవ చేయడం ద్వారా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. సమాజంలో తమ పిల్లలు ఉన్నత స్థితికి ఎదగాలని ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఆకాంక్షిస్తారని, వారి కోరిక తీరే విధంగా పిల్లలు కష్టపడి చదివి జీవితంలో ఉన్న స్థాయికి చేరుకోవాలని, సమాజానికి ఉపయోగపడే విధంగా వారు ఉత్తమ పౌరులుగా ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజి జెడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ, మారిపెద్ది శ్రీనివాస్ , బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మాజీ అధికార ప్రతినిధి బూర మల్సూరు గౌడ్, బిజెపి నాయకులు కడియం రామచంద్రయ్య,మన్మధ రెడ్డి,చల్లమల్ల నరసింహ,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతోనే ధ్వంసమైన బ్రిడ్జి

**- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు, జూలై 27 :**
రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ఏ బ్రిడ్జి అయినా, ఏ ప్రాజెక్ట్ అయినా వారి కళ్ళ ముందే కుంగిపోవడం వాళ్ళ పనితననికీ నిదర్శనమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం తాండూరు కాగ్నా బ్రిడ్జిని సందర్శించారు. తాండూర్ నియోజకవర్గలో కాగ్న నదిపై నిర్మించిన ప్రధాన బ్రిడ్జి కేవలం మూడు సంవత్సరాలోపే కుంగిపోవడం అనేది గత పాలకులకు ప్రజలపై కాదు కమీషన్లపై ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని అన్నారు.త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పై పూర్తి విచారణ చేసి ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎమ్మెల్యే వెంట తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి ,స్థానిక నాయకులు ఉన్నారు.

# కులవృత్తులకు చేయూతను అందించాలని మంత్రికి వినతి పత్రం



**దేవరకొండ నీలగిరి వార్త**
విశ్వబ్రాహ్మణుల కులస్తులకు వారి కుల వృత్తులకు చేయూతనందించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఆదివారం దేవరకొండ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించామని తెలంగాణ వచ్చాక కుల వృత్తులకు న్యాయం జరగలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మా కులవృత్తులకు చేయూతని అందించాలని తెలిపారు. కార్పొరేట్ జ్యువెలరీ కంపెనీలు రోజురోజుకు విస్తరించడంతో స్వర్ణకార వృత్తులు చేసే వారి వృత్తులు అధ్వానంగా మారినాయని తెలిపారు . కార్పొరేట్ కంపెనీల ప్రభావం స్వర్ణకార వృత్తి దారులపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. విశ్వబ్రాహ్మణుల కులవృత్తిలో భాగమైన వడ్రంగి ,కంచర, కుమ్మరి, కుల వృత్తుల వారు కార్పొరేట్ కంపెనీల రెడీమేడ్ వస్తువుల ప్రభావంతో కులవృత్తులు కొనసాగించే పరిస్థితి లేకపోయిందని తెలిపారు. చేనేత, గీత , కార్మికులతో సమానంగా 50 ఏళ్లు పైబడిన వారికి ఇస్తున్న చేయిత పింఛన్ విశ్వబ్రాహ్మణ కుల వృత్తుల వారికి అందించి ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఆర్థికంగా వెనుకబడిన కుల వృత్తుల వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎన్ ఎన్ చారి, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కుమారస్వామి, కోశాధికారి ఎన్. కృష్ణయ్య ,చొల్లేటి భాస్కరాచారి, మోర అశోక్, చేపూరి భీష్మాచారి, చేపూరి జగన్, శ్రీనివాస చారి,తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ప్రజల సంక్షేమమే నాకు ప్రాధాన్యత

**ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతి రెడ్డి...**




**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం ప్రతినిధి సీఆర్కే,**
కోదాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాల పై ప్రజలు అత్యంత అనుకూలంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ ఆదరణకు మరియు నమ్మకానికి నేను వారికి ఎప్పుడూ హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. కోదాడ నియోజకవర్గంలో ప్రజా సేవలో ఎప్పటికీ అంకిత భావంతో కొనసాగుతానని ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతూ, ప్రజల ఆకాంక్షలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తాను.కోదాడ ప్రజల సంక్షేమమే నాకు ఎప్పటికీ ప్రథమ ప్రాధాన్యం అని కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు...

# కాలుష్య రహిత ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించాలి

**సూర్యాపేటలో జెఎస్ఆర్ గ్రీన్ మోటార్స్ ప్రారంభం**



నీలగిరి వార్త, సూర్యాపేట:-
కాలుష్య రహిత ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో ఎల్ఐసి ఆఫీసు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెఎస్ఆర్ గ్రీన్ మోటార్స్ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. దీనిలో భాగంగా ఎలక్ట్రికల్ వాహనాల వాడకాన్ని పెంచాలన్నారు. ఎలక్ట్రికల్ వాహనాల వల్ల ఖర్చు,ఇంధన ఆదాతో పాటు కాలుష్య నివారణకు కృషి చేసినట్లు అవుతుందన్నారు. అనంతరం జెఎస్ఆర్ ఎలక్ట్రికల్ వెహికల్స్ ఫౌండర్ అండ్ సీఈవో పాశం జనార్ధన రెడ్డి మాట్లాడుతూ తమ వద్ద ఎనిమిది రకాల కంపెనీలకు చెందిన 40 మోడల్స్ ఎలక్ట్రికల్ బైకులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సబ్సిడీని పొందే ఎలక్ట్రికల్ బైక్ లు కూడా అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.ప్రముఖ కంపెనీలైన రివోల్ట్, బ్యాటరీ మొబిలిటీ, కైనటిక్ గ్రీన్, డైనమో,గో ఇన్, ఐ ఓమీ, ఒకయా వంటి బ్రాండెడ్ ఎలక్ట్రికల్ బైకులు తమ వద్ద లభిస్తాయని తెలిపారు. ఎలక్ట్రికల్ బైక్ ల వల్ల తక్కువ విద్యుత్ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించడంతో పాటు పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలను ఆదా చేయవచ్చన్నారు.కాలుష్య నివారణలో ఎలక్ట్రికల్ వాహనాల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు.రానున్న రోజుల్లో ఎలక్ట్రికల్ వాహనాలకే ఆదరణతో పాటు డిమాండ్ ఉందన్నారు. సూర్యాపేటలో తమ యొక్క ఐదవ బ్రాంచ్ ను ప్రారంభించామని తెలిపారు. గ్యారెంటీ, వారంటీతో తాము అందించే ఎలక్ట్రికల్ బైకులను సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ బ్రాంచ్ జనరల్ మేనేజర్ బి.శ్రీనివాస్, నేరేడుచర్ల షోరూం ప్రొప్రైటర్ జూలకంటి జానారెడ్డి, సూపర్వైజర్ సాయికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "మత్తుపదార్థాల నుండి దూరంగా ఉండండి" అనే సందేశంతో అవగాహన కార్యక్రమం నిర్వహణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త సుందర్
జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డి కార్యదర్శి ఆదేశాల మేరకు బెండి విజయ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్గా "మత్తుపదార్థాల నుండి దూరంగా ఉండండి" అనే సందేశంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పోస్టర్లు అతికించి, పామ్ఫ్లెట్లు పంపిణీ చేశారు. అధికారులు, సిబ్బందిని కలిసి మత్తుపదార్థాల దుష్పరిణామాలపై చైతన్యం కలిగించారు. ఈ సందేశ పతాకాలను టౌన్ ఇన్స్పెక్టర్ నరహరి, పోలీస్ సిబ్బంది సమక్షంలో విడుదల చేశారు. అంతేగాక, చౌరస్తాలో ట్రాఫిక్ ఎస్ఐ మరియు కానిస్టేబుళ్లతో పాటు స్థానిక ప్రజలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ "జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ నాకు పారా లీగల్ వాలంటీర్గా సేవలందించే అవకాశం కల్పించినందుకు ఎంతో కృతజ్ఞతతో ఉన్నాను. సమాజానికి మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై చైతన్యం కలిగించేందుకు నేను సహాయపడతాను" అని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శివ గౌని అంజలి గౌడ్





హయత్ నగర్ నీలగిరి వార్త జూలై 27 :
ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం దిల్ సుఖ్ నగర్ లోని ఆయన నివాసంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అంజలి గౌడ్ పుష్పగుచ్చాలు అందజేసి శాలువతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కౌశిక్ రెడ్డి ఖబర్దార్ సీఎం రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారాలు మానుకో

**ఫోన్ ట్యాపింగ్ బిఆర్ఎస్ పార్టీ ఆచారం**

**వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్**



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
హుజురాబాద్ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై అసత్య ప్రచారాలు మానుకోవాలి లేని పక్షంలో కౌశిక్ రెడ్డిని రోడ్డు మీద తిరగనివ్వం వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు దగ్గర మంచి పేరు సంపాదించు కోవడం కోసం కౌశిక్ రెడ్డి ఇష్టం వచ్చినట్టుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధారణమైన కామెంట్లు చేయడం సరైనది కాదు అని వారన్నారు. త్వరలో బిజెపిలో విలీనం అయ్యే పార్టీ కోసం అంతలా శ్రమించాల్సిన అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారుఅని అన్నారు. కౌశిక్ రెడ్డి ఇప్పటికైనా తన తీరులో మార్పు తెచ్చుకోవాలి లేని పక్షంలో కాంగ్రెస్ కార్యకర్తల కోపానికి బలి కావాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖమ్మం గణేష్ వస్తాది కృష్ణ సాబీర్ నాయకులు దాడి మల్లేశం నాగుల రాము గంటల ప్రకాష్ కుతాడి రాజేశం కూర దేవన్న అంబాటి చందు నేరెళ్ల శ్రీధర్ గౌడ్ పోతుగంటి వెంకన్న ఇన్నారం సాగర్ కుమ్మరి శేఖర్ సారంపెల్లి భాను గుండం సంతోష్ జోగిని తిరుపతి మహదేవుని అంజయ్య తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల సమావేశం..



**- 2000 సంవత్సరం బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**- 25 సంవత్సరాల తర్వాత సమావేశం**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:
బిబిపేట్ మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ రోజు 2000 సంవత్సరంలో 10 వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 25 సంవత్సరాల క్రితం విద్యాబుద్ధులు నేర్పినగురువులను సన్మానించుకోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో కాశీనాథ్ శర్మ, మాధవరెడ్డి, గోవర్ధన్ రెడ్డి,విజయ్ కుమార్,సుతారి అం జయ్య, తుమ్మ రామచంద్రం, ఎదుల్ల ఇంద్రసేనారెడ్డి, కిష్టరెడ్డి, ఆనందరావు, విశ్వమోహన్,ఎల్లము,రమేష్ శర్మ లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే ఉపాధ్యాయులకు ఎనలేని ఆనందం కలుగుతుందని,కష్టాలకు కృంగిపోకూడదని జీవిత లక్ష్యాన్ని చేరుకునేంతవరకు విశ్రమించకూడదని పూర్వ విద్యార్థులకు సూచించారు. సమాజ శ్రేయస్సుకు సాధ్యమైనంత వరకు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. పూర్వ విద్యార్థులు వారు 25 సంవత్సరాల క్రితం పాఠశాలలో పొందిన అనుభవాలను పంచుకుని ఆనందంతో గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# 85 జతల కోడెల పంపిణీ..

# రాజన్న కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాల నుంచి రైతులు తీసుకున్న కోడల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు వేములవాడ పరిధిలోని తిప్పాపూర్లో ఉన్న వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని 85 జతల కోడెలను 170 జీవాలను అర్హులైన రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవ సరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కోడెల స్థితిగతులపై ఆరా తీస్తారని తెలిపారు. కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ రాధాభాయి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం తదితరులు ఉన్నారు కార్యనిర్వాహక ఇంజనీర్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ సహాయక ఇంజనీర్ సహాయ కార్య నిర్వహణాధికారులు పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వాటా కోసమే ముదిరాజుల కొట్లాట

**కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండల జలల్పూర్ గ్రామంలో ముదిరాజ్ రాజకీయ చైతన్య సమావేశంలో పాల్గొని ముదిరాజ్ జండాను జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ ఆదివారం,ఆవిష్కరించారు. గ్రామంలో డీజే పాటలతో ముదిరాజ్ల ఐక్యత నినాదలతో తప్పాసుల మోతలతో మారు మోగింది,భారీని ర్యాలీ గ్రామంలో నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో సరైన న్యాయం జరగడం లేదని, అన్ని రకాలుగా అన్యమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజులకు రావాల్సిన ఆర్థిక, రాజకీయ,విద్య,ఉపాధి ఉద్యోగాలలో "వాటా" కోసమే తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిరంతరం,ఉద్యమిస్తుందన్నారు.

కామారెడ్డి జిల్లాలో గ్రామ, గ్రామాన ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటును ప్రభుత్వమే చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు హైకోర్టు ఆదేశాల మేరకు, నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం మత్స్య శాఖ కమిషనర్ ఆదేశాలు జారిచేశారని తెలిపారు.

ప్రతీ ముదిరాజ్ కుటుంబం తమ పిల్లలను ప్రభుత్వ గురుకులాల్లో చదివించేలా,ప్రయత్నించాలని కోరారు. ఇందుకు ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ప్రోత్సహించాలని సూచించారు. చదువుతోనే సంస్కారం, ఆర్థిక ప్రగతి, రాజకీయ చైతన్యం,కల్గుతుందన్నారు. గ్రామంలోని అన్ని కులాలతో కలిసిమెలిసి ఉంటూ రాజకీయ అధికారాన్ని ఛేజిక్కించు కోవాలని జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ కోరారు. పెద్దమ్మ తల్లి గుడి నిర్మానానికి ప్రతీ గ్రామానికి 50/- లక్షల రూపాయకు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని, డిమాండ్ చేశారు.

ఓటు హక్కుతోనే ప్రభుత్వంలో మన వాటా సాదిం చుకోవచ్చని, రాబోయే ఎన్నికల్లో మన ఓటు.. మన నాయకున్ని ఎన్నుకోవడానికే సోయితో పని చేయాలనీ సూచ్చించారు. ప్రతీ ముదిరాజ్ బిడ్డ రాజకీయ చైతన్యం తో పని చేసిన రోజే గ్రామం నుండి అసెంబ్లీ వరకు "వాటా"ను మనం పొందడానికి ఉద్యమించాలని, వ్యూహంతో పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తూర్పు రాజులు ముదిరాజ్ నాగిరెడ్డిపేట మండల మహాసభ అధ్యక్షులు బాలయ్య ముదిరాజ్, ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు ప్యాలాల రాములు ముదిరాజ్, యువత కన్వీనర్ సంతోష్ ముదిరాజ్, గాందరి సొసైటీ డైరెక్టర్ బాబా ముదిరాజ్, రవి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నారాయణ ముదిరాజ్, గ్రామ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, మహిళలు, యువత, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ని కలిసిన వేములవాడ బిజెపి నేతలు



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ను వేములవాడ బిజెపి నేతలు ఆదివారం కలిశారు ఈ సందర్భంగా రహదారి విస్తరణ డ్రైనేజీ తాగునీటి సరఫరా వంటి ప్రాంతీయ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు మంత్రి సానుకూలంగా స్పందించి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

**రైతు సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య**



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రం అమరవీరుల స్థూపం వద్ద రైతు సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య ఆధ్వర్యం లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం10వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి వర్ధంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త యువతకు మార్గనిదేశకుడు జీవితాంతం దేశ ప్రతిష్ఠత కోసం తపించిన దేశభక్తుడు భారత మాజీ ప్రథమ పౌరుడు డాక్టర్ ఎ పి జీ అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు ఆయన సేవలు ఎనలేనివని ఆయన మనమధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు యువత ఆయన అసాయసాధనకై ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని చేస్తామని గ్రామాలు అభివృద్ధికై అనునిత్యం ఆయన పాటుపడేవారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మర్రి రాములు రవీంద్ర రెడ్డి లింగంపల్లి రాములు బత్తుల వంశీ బత్తుల శ్రవణ్ అక్కనపెల్లి రాజేందర్ మర్రి చిన్న రాములు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన ఎల్లారెడ్డి బంజారా సంఘం నాయకులు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆదివారం ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం అధ్యక్షులు కోలా రాములుతో పాటు కమిటీ సభ్యులు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సభావట్ రాములు నాయక్ ను ఎల్లారెడ్డి బంజారా సంఘం నాయకులు పుష్పగుచ్చం అందజేసి శాలలతో సన్మానించారు. బంజారా జాతి అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతి భావాలను పెంపొందించి ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం మండల ప్రధాన కార్యదర్శి సర్దార్ నాయక్, ఉపాధ్యక్షులు ఫుల్ సింగ్ నాయక్, నాయకులు మున్య నాయక్, బంజారా యూత్ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్
ఆదివారం రోజున నిజామాబాద్లో జరిగిన అవినీతి నిర్మూలన సమితి సమావేశానికి హాజరైన నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ ద్వివేది ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కామారెడ్డి జిల్లా ఎసిసి డిప్యూటీవిజిలెన్స్ఆఫీసర్గర్దాస్ చంద్రశేఖర్.

# ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన దత్తాత్రేయ నగర్ కాలనీ వాసులు





హయత్ నగర్ నీలగిరి వార్త జూలై 27

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం డివిజన్ లోని దత్తాత్రేయ నగర్ కాలనీలో కాలనీవాసులు మొక్కలు నాటడం జరిగింది. దత్తాత్రేయ నగర్ కాలనీ తరఫున సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డి. రమేష్, ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు టీ శోభన్ ,కోశాధికారి బి కిరణ్ కుమార్ ,గౌరవ అధ్యక్షులు యాదిరెడ్డి, మరియు కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ నగర్ కాలనీలో వైభవంగా శ్రీ బంగారం పోచమ్మ , అరుణాచల రేణుకా మాత బోనాల ఉత్సవాలు






హయత్ నగర్ నీలగిరి వార్త జూలై 27 :

శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ లోని దత్తాత్రేయ నగర్ కాలనీలో శ్రీ పోచమ్మ , అరుణాచల రేణుకా మాత అమ్మవారి బోనాలు ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు పూజలు, ఉదయం నుంచి భక్తులు ఆదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# జాతీయ ఓబీసీ పోస్టర్ల ఆవిష్కరించిన ఎంపీ రవిచంద్ర



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ పోస్టర్లు,కరపత్రాలను ఆవిష్కరించారు.ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, చిన్న శ్రీశైలం యాదవ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పల వెంకటరమణ, హైకోర్టు సీరియస్ న్యాయవాది చెరుకూరి శేషగిరిరావు, మున్నూరుకాపు ప్రముఖుడు జైపాల్ రెడ్డి తదితరులతో కలిసి పోస్టర్లు , కరపత్రాలను ఆవిష్కరించారు. బీసీ రిజర్వేషన్స్ ఆరాధ్యుడు "బీపీ మండల్ డే"సందర్భంగా జాతీయ ఓబీసీ 10వ మహాసభ ఆగస్ట్ 7వతేదీన గోవాలోని సాంటక్రూజ్ వద్ద ఉన్న శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరుగుతుంది."ఛలో గోవా" పేరుతో నిర్వహిస్తున్న ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ వద్దిరాజును సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, చిన్న శ్రీశైలం యాదవ్ తదితర ప్రముఖులు శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు.పోస్టర్ల ఆవిష్కరణ సందర్భంగా "జై బీసీ జైజై బీసీ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీసీ ఐక్యత వర్ధిల్లాలి","సాధిద్దాం సాధిద్దాం రాజ్యాధికారం సాధిద్దాం"అంటూ నినదించారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ, సిబ్బందికి స్పష్టమైన సూచనలు**

**డాక్టర్ చందు నాయక్**





ముదిగొండ నీలగిరి వార్త జూలై 27.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉపాధికారి, వ్యాక్సిన్ పరిపాలన అధికారి డాక్టర్ చందు నాయక్ ఆదివారం ముదిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. తనిఖీ సందర్భంగా పీహెచ్‌సీ లో అందుతున్న వైద్య సేవలు, వాక్సినేషన్, ల్యాబ్, ఫార్మసీ విభాగాల్లో నమోదవుతున్న రికార్డులను పరిశీలించారు. అనంతరం రాబోయే కాలంలో పెరిగే అవకాశం ఉన్న సీజనల్ వ్యాధుల నివారణపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరు హెడ్‌క్వార్టర్స్ లో హాజరై సమయపాలన పాటించాలి. ప్రతిరోజూ గృహ సందర్శనలు నిర్వహించాలి. ఏ జ్వర లక్షణాలు కనిపించినా వెంటనే డెంగ్యూ ఆర్‌డి టి పరీక్ష చేయాలి. పాజిటివ్ వచ్చినవారి వివరాలు వెంటనే పీహెచ్‌సీకి పంపించాలి" అని తెలిపారు.

ప్రధాన సూచనలు:

ప్రతి జ్వరం కేసును మూడు నుంచి నాలుగు రోజులు ఫాలో అప్ చేయాలి.
డెంగ్యూ పరీక్షలు ఆశా వర్కర్ల స్థాయిలోనే చేయాలి.
ప్రతి రోజు డ్రై డే యాక్టివిటీస్ నిర్వహించాలి.
గ్రామ పంచాయతీలతో సమన్వయం చేసి మోస్కిటో బ్రీడింగ్ నివారణ చర్యలు చేపట్టాలి.
ఒక గ్రామంలో నాలుగు లేదా ఐదు జ్వరం కేసులు నమోదైతే, వెంటనే అక్కడ వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి.
సూపర్వైజర్లు ప్రతిరోజూ ఫీల్డ్ యాక్టివిటీస్‌పై సమీక్ష నిర్వహించాలి.

ప్రజలకు సూచనలు:

పరిసరాల పరిశుభ్రత పాటించాలి. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు కాచిన నీటిని చల్లార్చిన తర్వాత మాత్రమే తాగాలని, వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణాదేవి, సీహెచ్‌ఓ మధుసూదన రావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు, సూపర్వైజర్ లత, స్టాఫ్ నర్స్ నాగరాజకుమారి, ఫార్మసిస్ట్ సత్యవతి, వెంకటరెడ్డి, హెచ్‌ఈఓ తదితరులు పాల్గొన్నారు.సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండానే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించవచ్చని డాక్టర్ చందు నాయక్ పేర్కొన్నారు.

# కేటీఆర్ సిద్ధాంత పరంగా మాట్లాడాలి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా మీడియా మిత్రుల సమావేశంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంట్రాక్టు పనుల కోసం దోపిడి వాస్తవం కాదా,సీఎంఆర్ఎఫ్ నిధులను దోచుకున్నది వాస్తవం కాదా, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని కైటెక్స్ వారిని బ్లాక్ మెల్ చేసి 15 కోట్లు బి ఆర్ ఎస్ పార్టీ కోట్టి వేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు కాళ్లకు చెప్పులు లేని అయ్యకు ఇన్ని వేల కోట్లు ఎక్కడ నుండి వచ్చాయి, అభివృద్ధి ముసుగులో రాష్ట్రాన్ని దోచుకుతున్నారు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రోడ్డు తన కాంట్రాక్టు పనుల కోసం వెడల్పు పేరుతో ఇండ్లు కూల్చి రోడ్లు వేసి కోట్లు దోచుకున్నారు.గృహలక్ష్మి పథకం పేరుతో పేదలకు నిలువ నీడ లేకుండా చేసి, వారిని మోసం చేసింది వాస్తవం కాదా ఫామ్ హౌస్ లో జరిగిన పాపాలు కడుక్కోవడానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టి ఇబ్బంది గురి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి బిల్లులు ఇప్పిస్తున్నాం అన్నారు.అభయ హస్తం క్రింద మీరు దోచుకున్నది,మేము తిరిగి ఇచ్చాము, ఇప్పటి వరకు పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 6 కోట్ల పావుల వడ్డీ రుణాలు మహిళలకు ఇచ్చాము.ప్రతి నెలకు దాదాపు 6500 కోట్ల అప్పు కట్టుకుంటూ ఆరు గ్యారెంటీ హామీలను అంచెలంచెలుగా నెరవేరుస్తున్నాం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా 5.98వేల పైచిలుకు రేషన్ కార్డులను ఇచ్చామని, నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అన్నారు మూడు నెలల ముందు ఇండ్లు ఇచ్చి మోసం చేసింది మీరు కాదా, ప్రగతి భవన్ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానన్నది వాస్తవం కాదా మొరం దోపిడీ చేసిన పెద్ద దొంగ మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లకు మోరాన్ని అందజేస్తున్నాం.పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, తదితర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నాం. అవినీతి రహిత పాలన మేము చేస్తున్నాం.గోదాం నుండి రాత్రి 11.30 గంటలకు యూరియాని దొంగిలించిన వారిని పోలీసులు కేసులు పెడితే తప్పా,బీసీల గురించి మాట్లాడే నైతికత మీకు లేదు, నీ పాలనలో బీసీ మంత్రిగా కెప్టెన్ లక్ష్మీకాంతారావు కాదా..?, ఎన్నికల ముందు రైతు భరోసా ఎగగొడితే మేము ఇచ్చాం, రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదు.ప్రగతి భవన్ సాక్షిగా రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానన్నారు,బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు సబ్సిడీ రద్దు చేసారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీలు ఇస్తున్నాం అని అన్నారు.

# లిక్కర్ స్కాం నిందితులు వీరనారిని తాకడం సిగ్గుచేటు



**రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల వేస్తే కవిత పాపాలు పోతాయా.**

**రుద్రమదేవి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

లిక్కర్ స్కామ్ లో కూరుకుపోయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ వీరనారి రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల చేయడం తెలంగాణ సమాజానికే అవమానమని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ధ్వజమెత్తారు. ఆదివారం పోచమ్మ మైదాన్ లోని రాణి రుద్రమదేవి విగ్రహానికి రవికుమార్ క్షీరాభిషేకం చేశారు. వరంగల్ జిల్లా మహిళా మోర్చా, యువజన మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.
ప్రజల కోసం పసిపాపను నడుముకు కట్టుకొని యుద్ధరంగంలో కదం తొక్కిన రుద్రమదేవికి లిక్కర్ వ్యాపారం చేస్తూ కోట్లు గడించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూలమాల వేయడం పెద్ద అపచారమని ఆరోపించారు. ఆమె విగ్రహం వద్దకు వచ్చినంత మాత్రాన కవిత చేసిన పాపాలు పోతాయి అనుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ లో జైలుకు సైతం వెళ్లిన కవిత రాణి రుద్రమదేవి విగ్రహం వద్దకు వచ్చి ముక్కు నేలకు రాసి క్షమించమని కోరాలని డిమాండ్ చేశారు. ఆమె విగ్రహాన్ని తాకడం వీరనారిని అవమానించినట్టేనని గంట రవికుమార్ ధ్వజమెత్తారు. అందుకే మహిళ, యువ మోర్చా ఆధ్వర్యంలో రుద్రమదేవి విగ్రహానికి క్షీరాభిషేకం చేసినట్టు స్పష్టం చేశారు. అవినీతి అక్రమాల్లో కూరుకుపోయిన కల్వకుంట్ల కుటుంబం మహనీయులు, అమరవీరుల విగ్రహాలను తాకే అర్హత లేదని రవికుమార్ ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల్లో లబ్ధి పొందేందుకే కవిత ఈ డ్రామాలు చేస్తోందని విమర్శించారు. వారు ఎన్ని కుయుక్తులు చేసిన ప్రజలు కవితను ఆమే కుటుంబాన్ని నమ్మే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నిక కోసమే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం కొత్త గ్రామాలకు తెర లేపిందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్యే కేటీఆర్ పైకి కొట్టుకుంటూ తిట్టుకుంటూ కనిపించినా లోపల వారంతా ఒకటేనని విమర్శించారు. ఫోన్ టాపింగ్ కెసిఆర్, కేటీఆర్ లు జైలుకు వెళ్లడం ఖాయమని అలాగే లిక్కర్ స్కాంలో కవిత కూడా జైలుకు వెళుతుందని చెప్పారు. వారి అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే ప్రజల మధ్యలో ఉంటున్నట్టు నాటకాలు ఆడుతున్నట్టు విమర్శించారు.

# వెంకటాపురంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

**ఇందిరమ్మ పాలన ప్రజలకోసం సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ముందు వరుసలో ఉంది.**



ముదిగొండ నీలగిరి వార్త జూలై 27.

ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇందిరమ్మ పాలన ప్రజల పాలన అని, ప్రభుత్వ హామీలను నెరవేర్చే దిశగా ప్రతి చర్య తీసుకుంటున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు.మధిర నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత భట్టి విక్రమార్కకు చెందుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, రూ.500కే గ్యాస్ సిలిండర్, విద్యుత్ సబ్సిడీ, పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, రైతులకు బోనస్, రుణమాఫీ, విద్య, వైద్యం వంటి రంగాల్లో నాణ్య మైన సేవలు అందిస్తున్నది ప్రస్తుతం రాష్ట్రంలో అమలవు తున్న శాసనపాలన అన్నది ఆయన వ్యాఖ్యానమైంది.కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్దిదారులు కొత్తగా అందుతున్న రేషన్ కార్డులకు హర్షం వ్యక్తం చేశారు.

# మాతృవియోగం చెందిన జర్నలిస్టును పరామర్శించిన



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం మెట్రో ఉదయం టీవీ రిపోర్టర్ చిట్టోజు శ్రీనివాస్ తల్లి చిట్టోజు ధనమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని పెరుకవాడ లో ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్. ఈ కార్యక్రమంలో వారితో పాటు వరంగల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఎర్రగోళ్ల భరత్ వీర్, కరీమాబాద్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వంచనగిరి రాజకుమార్, బిజెపి నాయకులు చిలువేరు రాజేందర్, ముద్దసాని కృష్ణా పాల్గొన్నారు.

# సిహెచ్ సి ఆస్పత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సిహెచ్సి ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి సేవలు, ఆస్పత్రికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను వైద్యులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వార్డులో చికిత్స పొందుతున్న పేషంట్లతో వైద్య సదుపాయాలను అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వైద్య సేవలు నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా సిహెచ్సి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. కమలాపూర్ తహసీల్దార్ కార్యాలయం సందర్శన కమలాపూర్ లోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. కార్యాలయంలో భూభారతి దరఖాస్తులను ఆన్లైన్ చేస్తుండగా ఆ ప్రక్రియను పరిశీలించి వాటి వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# కాకతీయ వెంటేజ్ బికెఆర్ ఎనక్లేవ్ కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

హనుమకొండ నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధి లోని హసన్పర్తి కాకతీయ వెంటేజ్ బికెఆర్ ఎనక్లేవ్ కూడా లేఅవుట్ ను సందర్శించి వారి సమస్యలైన మిషన్‌భగీరథనీళ్లు, కరెంట్, తదితర సమస్యలను త్వరలోనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం కాకతీయ వెంటేజ్ బికెఆర్ ఎనక్లేవ్ కూడా లే అవుట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజుని ఘనంగా శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎఐసిసి ఎస్సి డిపార్ట్మెంట్ నాయకులు పులి అనిల్ కుమార్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, %దీఖ=% ఎనక్లేవ్ అసోసియేషన్ అధ్యక్షుడు, సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొప్పూరు - కొత్తపల్లి బ్రిడ్జిని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు నుండి కొత్తపల్లి రోడ్డు వరకు రూ. 329 లక్షల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, పంచాయతీరాజ్ అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించి బ్రిడ్జిని ప్రారంభించారు. అదేవిధంగా కొత్తకొండలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం వద్ద త్రిశూలం చౌరస్తా కు మంత్రి పొన్నం ప్రభాకర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు అనంతరం ఆలయంలో శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి

### తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు.వరంగల్ పట్టణంలోని ఉర్స్ కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీని వాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి "నైతిక నియమాలు -మీడియా చట్టాలు" అనేఅంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు .పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచూరించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, వర్కింగ్ జర్నలిస్ట్.. నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియ జేశారు. భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ, ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అం శాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరఫున నిర్వహిస్తామని అన్నారు.ప్రముఖ సంపాదకులు కే శ్రీని వాస్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు- మీడియా , ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్‌లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళు తున్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్, బ్యూరో ఆఫ్ నెట్వర్క్ వెలుగు ఇంచార్జ్ చిల్ల మల్లేశం భాష, తప్పొప్పులు, దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు.ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పద జాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమం లో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు, మేనేజర్ శైలేష్ రెడ్డి,టియుడబ్ల్యూజే (ఐ జె యు) అధ్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్ ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్ తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్,డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వైద్యనాథ ముక్తి క్షేత్రం శనీశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన

### పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ వైద్యనాథ ముక్తి క్షేత్రం ఆలయంలో శనిశింగనాపురం కృష్ణశీల శని దేవుని కొలువు మూర్తి ప్రతిష్టాపన వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ, ఆధ్వర్యంలో శని దేవునికి ప్రాణ ప్రతిష్ట క్షయాభిషేకం, ధాన్యాభిషేకం, క్షీరాభిషేకం పాలాభిషేకం ధూప దీప నైవేద్యాలతో పూజలు చేయడం జరిగింది, శనైశ్చర ప్రతిష్టాపన నిర్వహించడం జరిగింది. అనంతరం హెూమం మరియు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పూర్ణాహుతి సమయంలో స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి హాజరై పూజలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు తాను ముందు ఉంటానని భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి కొరకు కామారెడ్డి జిల్లా నుండి ఎంతోమంది భక్తులు ఉన్నారని అందరు కూడా ఈ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ గంగారం ఆంజనేయ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి క్షేత్రంగా శనైశ్చర ప్రతిష్టాపన కామారెడ్డి జిల్లాలో నెలకొల్పడం కామారెడ్డి జిల్లా ప్రజలు చేసుకున్న పూర్వజన్య సుకృతమని తెలిపారు.శనైశ్చర క్షేత్రాన్ని దర్శించుకోవడానికి మహారాష్ట్ర, తమిళనాడుకు వెళ్లవలసిన అవసరం లేదని, మీకు ఎలాంటి శని దోషాలు ఉన్న తొలగించే శనైశ్చర విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం చేసుకోవడం జరిగిందని, కామారెడ్డి ప్రజలు చేసుకున్న పుణ్యఫలం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లింగ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నిమ్మల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాలకిషన్, లక్ష్మీరాజ్యం, రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి అనిల్ కుమార్, సహాయ కార్యదర్శులు దేవేందర్ ధర్మరాజు కృష్ణ గౌడ్ ఇతర సభ్యులు, మహిళా భక్తులు తదితరులు భారీ ఎత్తునపాల్గొన్నారు.

## జ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు

### రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హనుమకొండ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు లోని అంచూరి ఫంక్షన్ హాలులో ముల్కనూరు ప్రజా గ్రంథాలయం కథోత్సవం-2025 నమస్తే తెలంగాణ- ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం, ముల్కనూర్ సాహితీ పీఠం సంయుక్తంగా జాతీయస్థాయి కథల పోటీల విజేతలు, కోడూరి రాజయ్య స్మారక క్విజ్ పోటీ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మారుతున్న కాలంలో సమాజంలో ఉన్నటువంటి చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియాలంటే చరిత్రను తెలుసుకోవా లన్నారు. ఇందుకు గ్రంథాలయాలు దోహదపడతాయన్నారు. ముల్కనూర్‌లోని ప్రజా గ్రంథాలయం జ్ఞానానికి వేదిక నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని, ప్రజా గ్రంథాలయాలు ఏర్పాటు ద్వారా సమాజ నిర్మాణానికి అంకురార్పణ చేయాలన్నారు. గ్రంథాలయం సమాజానికి ఉపయోగపడాలన్నారు. నేటి సమాజంలో బంధాలు తగ్గిపోతున్నాయని అన్నారు. సమాజంలో చిన్న చిన్న కారణాల వల్ల అనేక అనర్థాల వరకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. విద్యను అందుకు పుచ్చుకున్న వారు జీవితంలో ఎదిగారని అన్నారు. విద్యకు ఎవరూ కూడా దూరంగా ఉండవద్దని, చుట్టూ ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. సామాజిక స్పృహను కలిగి ఉండాలని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ కథోత్సవానికి 470 కథలు రావడం గొప్ప విషయం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కథలు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. రాష్ట్రంలో ముల్కనూరు ప్రజా గ్రంథాలయాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలుగు సాహిత్యానికి ముల్కనూరు వేదికగా నిలవడం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు.

ముఖ్యమంత్రి ఓ ఎస్ డి వేముల శ్రీనివాసులు మాట్లాడుతూ సొంత ఊరికి సహాయపడాలనే ఉద్దేశంతో పలువురుతో కలిసి ప్రజా గ్రంథాలయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. 12లక్షలు గ్రంథాలయ అభివృద్ధికి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రంథాలయంలో చదువుకున్న వారిలో దాదాపు 30మంది వరకూ వివిధ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కథోత్సవానికి హాజరయ్యారని తెలిపారు. సాహిత్యానికి ముల్కనూర్ సాహితీ పీఠం పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కథోత్సవం ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు యువతకు సూచించారు. ఇక్కడి యువత సివిల్స్ లో విజయం సాధించాలన్నారు. సాహిత్యం పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి సాహిత్యంలోముల్కనూర్ ను మోడల్ గా తీసుకెళ్లాలని సూచించారు. తెలుగు వారంతా ఒక్కటే అనే విధంగా కథోత్సవ పోటీలు నిర్వహించారని పేర్కొన్నారు. ప్రముఖ కవి అందెశ్రీ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం పార్లమెంట్ లో గళమెత్తిన విషయం ఇంకా మనసులో నిలిచి ఉందని, తన జీవితాంతం గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. ముల్కనూర్ సాహితీ రథచక్రం ముందుకు కదలాలని ఆకాంక్షించారు. సహకార సంఘం, డెయిరీ నిర్వహణ తో ఎంతో గుర్తింపును ముల్కనూర్ సాధించిందన్నారు. ములుకనూరు పేరు మొలకనూరు అని అన్నారు. సమాజంలో వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయని. అలాంటి వృద్ధులకు ప్రజా గ్రంథాలయం పొద్దుపొడుపు కావాలని ఆకాంక్షిచారు. ములుకనూరు ఎంతో గొప్ప ఊరు అని పేర్కొన్నారు. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు వంగ రవీందర్, కోశాధికారి లక్ష్మయ్య, ముల్కనూరు సాహితీ పీఠం కమిటీ ప్రతినిధులు, పలువురు కవులు రచయితలువిద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని సంరక్షించుకోవాలి




### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

భారత రాజ్యాంగాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియం లో ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షబ్బీర్ అలీ హాజరై మాట్లాడారు. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న బీజేపీ అహం కారాన్ని రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా అడ్డుకున్నామన్నారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో అందరం ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి సత్తా చాటాలని కోరారు. బహుజనులందరూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల హక్కుల కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను కొనసాగిద్దామన్నారు..

## శ్రీ ఈదమ్మ దేవాలయ గుడికి శంకుస్థాపన

### టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

ఆదివారం కామారెడ్డి పట్టణంలోని ఈదమ్మ దేవాలయ గుడికి 2,70,000 -( అక్షరాల రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు విరాళం అందజేసి శంకుస్థాపన చేసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ, ఎల్లవేళలా కామారెడ్డి పట్టణ ప్రజలకు మరియు రజక సంఘం సభ్యులకు మా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి మా నుంచి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీకాంత్, రజక సంఘం అధ్యక్షుడు నర్సన్న మహేష్,చౌకి కోటేశ్వర్, పందు శ్రీకాంత్,ఉపాధ్యక్షులు రాజు, నరేష్, అశోక్, మహేష్, రాజు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## జయభారత్ లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటిని విడుదల చేసిన లిఫ్ట్ చైర్మన్ మెదరమెట్ల వెంకటేశ్వరావు

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: జులై 27

మునగాల: మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో జయభారత్ లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటిని లిఫ్ట్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు,రైతులతో కలిసి నీటిని విడుదల చేయడం జరిగింది. అనంతరం లిఫ్టు రైతుల సమావేశము కొక్కిరేణి మాజీ సర్పంచ్ వక్క వంతుల ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో లిఫ్ట్ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ సాగుకు లిఫ్ట్ నీటిని సద్వినియోగం చేసుకోవాలని అట్లాగే ప్రభుత్వం మరియు అధికారులు లిఫ్టుల కాలువలకు రిపేర్ల కు నిధులు మంజూరు చేయాలని గత 25 సంవత్సరాలుగా పనిచేయుచున్న సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని, వారికి వేతనాలు చెల్లించాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో వెలిదండ మాజీ సర్పంచ్ ఆదూరి కోటయ్య, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న ఎంపీటీసీ ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం పార్టీ కార్యదర్శి నందిగామ సైదులు. సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, చనగాని సాంబయ్య, వట్టెపు చిన్న సైదులు, కామల్ల ప్రసాద్, మిల్లు వెంకయ్య, బండి లచ్చయ్య, రైతులు లిఫ్ట్ ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చేనేత, పద్మశాలి కుటుంబాలకు అండగా ఉంటా



### బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, జూలై 27:

చేనేత కార్మికులకు, పేద పద్మశాలీయులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని బీసీ కమిషన్ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత రాపోలు జయప్రకాష్ అన్నారు. చండూరులో ఆదివారం చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్), పట్టణ పద్మశాలి సంఘం మార్గదర్శకత్వంలో నిర్వహించిన ద్వితీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తన స్వగ్రామానికి అన్ని విధాలా సేవలం దిస్తానని తెలిపారు. తన చిన్ననాటి మిత్రులను గుర్తు చేసుకున్నారు. చేనేత సమస్యల పైన ఇప్పటికే తాను అనేక వినతి రూపంలో ప్రభుత్వానికి అన్ని వివరించానని తెలిపారు. ఇంకా వివరించడానికి తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. కార్మికులు పద్మశాలలకు ఏమన్నా సమస్య వస్తే తనకు సమాచారం ఇవ్వాలన్నారు. స్థానికంగా ఉన్న సమస్యల పైన పెద్దలంతా కూర్చొని ఓ వినతి రూపంలో తనకి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య, గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు దేవా, మార్కండేయ దేవాలయం మాజీ అధ్యక్షుడు పున్న బిక్షమయ్య , చేనేత పరిరక్షణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, అధ్యక్షుడు చెరుపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు ఏలే శ్రీనివాస్, సంగెపు శ్రీనివాస్, రాపోలు జగదీష్ పాల్గొన్నారు.